# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 16 | జూన్ | 2023 | పేజీలు : 7


## ఇథనాల్ ప్రాజెక్టు విషయంలో ప్రజాభిప్రాయాన్ని చేపట్టాలి

రైతులు వ్యతిరేకిస్తుంటే.. కొప్పుల అసహనానికి గురవుతున్నారు

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



2 లో

# పల్లె ప్రగతితో తెలంగాణ పల్లెలు
# అద్భుతంగా అభివృద్ధి చెందాయి

### గ్రామాల రూపురేఖలు మారిపోయాయి
### అద్భుతమైన రోడ్లు, నాణ్యమైన కరెంటు సరఫరా
### అన్ని వర్గాలు క్షేమంగా బ్రతకాలనేదే కెసిఆర్ లక్ష్యం
### మంత్రి గంగుల కమలాకర్
### బోనాలు, బతుకమ్మలతో
### మంత్రికి స్వాగతం పలికిన మహిళలు



కొత్తపల్లి,జూన్15( మనం న్యూస్): పల్లె ప్రగతితో తెలంగాణ పల్లెలు అద్భుతంగా అభివృద్ధి చెందాయని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం చరబూత్కూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అంతకుముందు మండలంలోని జూబ్లీ నగర్ లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి, రూ.5 లక్షల తో నిర్మించిన ముదిరాజ్ భవనమునకు, 10 లక్షల వ్యయంతో నిర్మించిన పద్మశాలి భవనానికి మంత్రి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తరువాత గ్రామాలలో ఇలాంటి దుర్భర పరిస్థితి ఉండరాదని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం నిరంతరం కొనసాగించడానికి, గ్రామంలోని చెత్తాచెదారం సేకరించడానికి వాటిని తరలించడానికి గ్రామంలో మొక్కలు సంరక్షించడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్ ను సమకూర్చడం జరిగిందన్నారు. సేకరించిన తడి చెత్తను కంపోస్ట్ గా మార్చడానికి పొడి చెత్తను నిర్వహించడానికి ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ రూప కల్పన చేసి ఇంటింటికి నల్ల ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం తో కొత్త విద్యుత్ స్తంభాలు అమర్చి, వంగిపోయిన తుప్పు పట్టిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి 500 జనాభాకు ఒక మల్టీ పర్పస్ వర్కర్ ను నియమించడంతోపాటు వారి వేతనాలను రూ 8500 పెంచడం జరిగిందన్నారు. గతంలో బీడుభూములు, నెర్రెలు బారిన చెరువులు ఉండేవని,తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో మండుటెండల్లో సైతం నీళ్లు మత్తడి దూకుతున్నాయని అన్నారు. అన్ని వర్గాలు క్షేమంగా బతకాలనే ఉద్దేశంతో కెసిఆర్ రైతుబంధు, రైతు బీమా, సకాలంలో ఎరువులు, దళిత బంధు, యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు, కులవృత్తులకు అనేక పథకాలు ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్, ఎంపీపీ టి.లక్ష్మయ్య, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ డి రమణారెడ్డి,రుద్ర భారతి, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ శ్రీలత, పంచాయతీ ఈ ఈ శ్రీనివాసరావు, జడ్పీటిసి, ప్రజా ప్రతినిధులు,, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతితో గ్రామాల్లో సమ్మిళిత అభివృద్ధి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో



# వయోవృద్ధులను వేధిస్తే శిక్ష తప్పదు

### జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా



జగిత్యాల, జూన్ 15 (మనం న్యూస్)ః వయోవృద్ధులను వేధించిన వారికి శిక్ష తప్పదని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా ముద్రించిన అవగాహన సదస్సుల ప్రచార పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. వయో వృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ వివిధ సమస్యల పై కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో వృద్ధుల వసతి గృహం నిర్మాణం సత్వరంగా పూర్తి చేయించాలని , వయో వృద్ధులను మిగతా 2లో..

# సంస్థాగత ప్రసవాల శాతం పెంచేలా కృషి చేయాలి

### - హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

చందుర్తి, జూన్ 15 (మనం న్యూస్)ః ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత ప్రసవాలు పెంచేలా సిబ్బంది కృషి చేయాలని, గర్భిణీ స్త్రీలలో హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ ల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 10 సబ్ సెంటర్ల వారీగా గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత డెలివరీలు, క్షయ వ్యాధి బాధితుల గుర్తింపు, తదితర అంశాలను ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా హైరిస్క్ కేసులకు అధిక ప్రాధాన్యతనిచ్చి, బాధిత గర్భిణీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు జిల్లా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకురావాలని సూచించారు. రక్తహీనత లోపాన్ని నివారించేందుకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకునేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం ప్రసవాలు జరిగేలా కృషి చేసిన ననుగుల, మూడపల్లి సబ్ సెంటర్ల ఏఎన్ఎం లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి లావణ్య, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు, ఉప వైద్యారోగ్య అధికారులు శ్రీరాములు, రజిత, ఇమ్యూనైజేషన్ అధికారి మహేష్, మెడికల్ ఆఫీసర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో పాటు 5 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రంలో నీటి సరఫరా, కాంపౌండ్ వాల్, శానిటరీ, గేట్, తదితర సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. పునరుద్ధరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఐదు రోజుల్లోగా ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు, పంచాయితీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాంరెడ్డి, మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పద్ధతిలో హాస్టల్ ప్రవేశాలను రద్దు చేయాలి



సిరిసిల్ల టౌన్, జూన్ 15 (మనం న్యూస్)ః బిసి కళాశాలల వసతి గృహాల్లోకి ఆన్‌లైన్ పద్ధతిలో అడ్మిషన్ తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో హాస్టల్ వసతి కల్పించడం వల్ల అనేక మంది విద్యార్థులకు ఇబ్బందులెదురవుతాయన్నారు. ఒక విద్యార్థి ఆన్‌లైలో హాస్టల్స్ సీటు కోసం దరఖాస్తు చేసుకొన్న తర్వాత విద్యార్థి 03 హాస్టల్స్ ఆప్షన్లు ఇవ్వాలని, ఎక్కడ సీటు వస్తే అక్కడ చేరాలని నిబంధన పెట్టారని దీని వల్ల హాస్టల్స్ చేరే పరిస్థితి ఉండదన్నారు. కేవలం మూడు హాస్టల్స్ ఎంచుకోవడానికి విద్యా కేంద్రాల్లో మాత్రమే ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఇవి లేవని విద్యార్థులు చేరే అవకాశం లేదన్నారు. ఆన్ లైన్ ద్వారా అడ్మిషన్లు చేయడం అంటే హాస్టల్స్ ఎత్తివేయాలని కుట్ర చేయడమే అన్నారు. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆదిత్య, వేణు, సాయిబాబు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దగ్ధమైన ఈత, తాటి వనాలను పరిశీలించిన బిజెపి నాయకులు ముదుగంటి



జగిత్యాల, జూన్ 15 (మనం న్యూస్)ః జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంతో పాటు రాయికల్ మండలం కిష్టంపేట్ గ్రామంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఈత, తాటి వనాలను బిజెపి రాష్ట్ర నాయకులు మదుగంటి రవీందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సోదరలకు ఇప్పటికే బెల్ట్ షాప్‌ల కారణంగా కల్లు విక్రయాలు సరిగా లేక, ఉపాధి కోల్పోతుంటే ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. ప్రభుత్వం గౌడ సోదరులను వెంటనే ఆదుకోవాలని, తక్షణమే తగిన నష్ట పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇత్తడి రాజారెడ్డి, శ్రీకాంత్ గౌడ్ , నాగేష్, బుర్ర ప్రమోద్, మొర్రి విజయ్, రాజా గౌడ్, శంకరయ్య గౌడ్, రాజకుమార్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను వేధిస్తే శిక్ష తప్పదు

మొదటి పేజీ తరువాయి..

వేధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే సత్వరం తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశాలు జారీచేయాలని కోరారు. సంఘం నిర్వహణకు ఒక భవనం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.సి. హన్మంతు రెడ్డి, కోశాధికారి వి. ప్రకాష్ రావు, నాయకులు సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బాల్, యాకూబ్, గౌరీ శెట్టి విశ్వనాథం, సత్యనారాయణ, కరుణ, అశోక్ రావు, బోల్లం విజయ్, నాయిని సంజీవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ప్రాజెక్టు విషయంలో ప్రజాభిప్రాయాన్ని చేపట్టాలి

జగిత్యాల, జూన్ 15 (మనం న్యూస్)ః ఇథనాల్ ప్రాజెక్టు కావాలా..? చక్కర కర్మాగారం కావాలా..? అనే విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమ ఎక్కడైనా జనావాసాల్లో ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. బీర్పూర్ మండలంలోని రోళ్లవాగు సమీపంలో ఏర్పాటు చేసిన రాజుల దేవుడు, భీమన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో గురువారం ఆయ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనావాసాలకు కేవలం 200 మీటర్ల దూరంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలనడం మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. మంత్రి ఈశ్వర్ ఇంత అసహనానికి లోనుకావడం ఎందుకు..? రైతాంగం చేపడుతోన్న నిరసనలు, ఆందోళనలు జీర్ణించుకోలేక చక్కర సాగు పట్ల రైతులు ఆసక్తి చూపడం లేదని మంత్రి అనడం హాస్యస్పదమన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మసక్తి రమేశ్, జెడ్పీటీసీ సభ్యులు పాత పద్మ రమేశ్, ఉపాధ్యక్షుడు బల్మూరి లక్ష్మణావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుపూరి సుభాష్ తుంగూరు యాదవ్ శ్రీమతి జితేందర్, కొల్వాయి ఎంపీటీసీ రంగు లక్ష్మణ్, సింగిల్ విండో చైర్మన్. నవీన్రావు, మండల ఉపాధ్యక్షుడు జోగిరెడ్డి ప్రధాన కార్యదర్శి నారపాక కమలాకర్, రాంలింగారెడ్డి, ఆకుల రాజిరెడ్డి, కోనపూర్ సర్పంచ్ జమున రాజిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బదినపల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, బర్రె రాజన్న, శేఖర్, భైరవేని సత్తన్న పాల్గొన్నారు.

## పల్లె ప్రగతితో గ్రామాల్లో సమ్మిళిత అభివృద్ధి

సిరిసిల్ల, జూన్ 15 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమ్మిళిత అభివృద్ధితో పాటు, విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, తెలంగాణ, రాజన్న సిరిసిల్ల జిల్లాల పల్లెలు దేశానికే ఆదర్శంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామ ప్రజలు బతుకమ్మలతో పండుగ వాతావరణంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చారు. గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో కలెక్టర్ అదనపు కలెక్టర్‌లు గ్రామ ప్రజలతో మమేకమై గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమం అమలు ద్వారా సాధించిన అభివృద్ధి, సంభవించిన మార్పులు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామ పంచాయితీకి పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, ట్రాక్టర్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె దవాఖాన, రైతు వేదికలను సమకూర్చుకున్నామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో జరిగిన సమ్మిళిత అభివృద్ధిని అందరికీ తెలపడం కోసం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని జరపడానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి ఎ.రవీందర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ ప్రదీప్, సర్పంచ్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అందరి భాగస్వామ్యంతో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

### కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, జూన్ 15 (మనం న్యూస్)ః తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జిల్లా జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల అధికారుల నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 14 వ రోజున పల్లె ప్రగతి కార్యక్రమాలను జిల్లాలోని 380 గ్రామ పంచాయతీ పరిధిలో మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా, మండల, స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వేయి మంది ముఖ్యులు, ప్రజా ప్రతినిధులు, 50 వేల మంది ప్రజలు హాజరైనట్లు, ప్రజా ప్రతినిదులు, ప్రజల సహకారంతోనే ప్రభుత్వం సంకల్పించిన కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, వెల్గటూర్ మండలం అంబారిపేట, గొల్లపల్లి మండలం ఇబ్రహీంపట్నం గ్రామంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మంత్రి వెంట ఏమెల్సీ ఎల్.రమణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ , జెడ్పీ చైర్ పర్సన్ డి.వసంత, ఇతర ప్రజా ప్రతినిధులు జగిత్యాల గ్రామీణ మండలం గొల్లపల్లే గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొని, 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనం, 5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసారు. మెట్ పల్లి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు , స్థానిక ఆర్డీఓ వినోద్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి విట్టంపేట, వెల్లుల గ్రామ పంచాయతీ ల్లో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనమును ప్రారంభో త్సవం, ట్రాక్టర్ పంపిణీ చేశారు. ప్రజల సహకారంతోనే ప్రభుత్వం ఆశించిన ప్రగతి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మిగతా దశాబ్ది ఉత్సవాలలో మరింత ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# స్మార్ట్ సిటీ పనులలో నాణ్యత లోపం బండి సంజయ్‌కి ఇప్పుడు కనిపించిందా?

### బండికిచిత్త శుద్ధి ఉంటే పనుల నాణ్యత లోపం పై ఫిర్యాదు చేయాలి

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ ,జూన15( మనం న్యూస్): స్మార్ట్ సిటీ పనులలో నాణ్యత లోపం బండి సంజయ్‌కి ఇప్పుడు కనిపించిందా? బండికిచిత్త శుద్ధి ఉంటే పనుల నాణ్యత లోపం పై ఫిర్యాదు చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు..గురువారం టవర్ సర్కిల్ ప్రాంతంలో నగర కాంగ్రెస్ బృందం స్మార్ట్ సిటీ పనులను పరిశీలించి నాణ్యత విషయంలో స్థానికులను అడిగి తెలుసుకున్నారు.నగరంలో స్మార్ట్ సిటీ పనులు అశాస్త్రీయంగా నాణ్యత లోపంతో నడుస్తున్నాయని గత మూడు సంవత్సరాలుగా నగర కాంగ్రెస్ పలుమార్లు నిలదీసిందని పాలకులు కమీషన్ల కక్కుర్తి తో పెడచెవిన పెట్టారని అన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్ పాత్ టైల్స్ వేసిన నాలుగు రోజులకే ఊడి పోతున్నాయని స్థానికులు చెబుతున్నారన్నారు.ఎంపి బండి సంజయ్ కుమార్ కు నాలుగున్నర సంవత్సరాల తరువాత కరీంనగర్ గుర్తుకు వచ్చిందని ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే స్మార్ట్ సిటీ పనులపై విచారణకు ఫిర్యాదు చేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. పురాతన గంజి హైస్కూల్ పూర్తిగా అవసాన దశలో ఉన్నదని తెలిపారు. ప్రహారీగోడ కూలిపోయి ఉండడం పలువురు మూత్ర విసర్జన కు వాడడం వల్ల కంపు కొడుతోంద న్నారు.ఈ



కార్యక్రమంలో దన్న సింగ్, మాచర్ల ప్రసాద్,గుండాటీ శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,గడ్డం విలాస్ రెడ్డి, దండి రవీందర్,బత్తినీ చంద్రయ్య గౌడ్,జీడీ రమేష్,మ్యాకల నర్సయ్య,మెతుకు కాంతయ్య,ఎండి చాంద్,షేక్ శహన్ష,షబానా మహమ్మద్,ఉరడి లత,ముల్కల కవిత,ఎజ్రా దేవ్,ముక్క భాస్కర్,నాగుల సతీష్,అన్నే జ్యోతి,ఎగ్గడి శారద,కాంపెల్లి కీర్తి కుమార్,కుంబాల రాజ్ కుమార్,అజ్మత్,నదిమ్,మహమ్మద్ భారీ,బషీర్,హనీఫ్,ముల్క లయోన తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం కార్యవర్గంలో సభ్యుల నియామకం బైలాకు విరుద్ధం

కరీంనగర్, జూన్15( మనంన్యూస్): రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్‌జిల్లా అధ్యక్షులునరహరి జగ్గారెడ్డి జిల్లా కార్యవర్గం మెజారిటీ సభ్యులు ఆమోదం లేకుండా, జనరల్ బాడీ లో తీర్మానం చేయకుండా కార్యవర్గంలోకి సంఘం బైలాకు విరుద్ధంగా ఏకపక్షంగా నియామకం చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవనిరెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కూర మహి పాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, ధనియాకుల శ్రీనివాసరెడ్డి, ముదుగంటి బాలకష్ణారెడ్డిలు ఒక గురువారం సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ ఉత్తర్వులు ఎన్నికలలో ఓట్లు వేసి పాలకవర్గాన్ని ఎన్నుకున్న సభ్యులను మోసం చేయడమేనన్నారు. ఈ నియామక ఉత్తర్వులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.పోటీ చేసినప్పుడు మద్దతు ఇచ్చినంత మాత్రాన సుమారు పదివేల సభ్యత్వం గల రెడ్డి సంక్షేమ సంఘం లో సంఘ నియామవళిని తుంగలో తొక్కి ఎన్నికైన కార్యవర్గంలోని మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తన ఇష్టానుసారం అధ్యక్షులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఉత్తర్వులు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సంఘ అభివృద్ధిని పక్కనపెట్టి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం పట్ల సభ్యులు గమనిస్తున్నారన్నారు. పాలకవర్గానికి సంస్థను నడపడం చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి



తిమ్మాపూర్, జూన్15( మనం న్యూస్): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ గ్రామానికి చెందిన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డిని నియ మించినట్లు బిజెపి రాష్ట్ర కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి ఎన్నిక పట్ల బీజేపీ నాయ కులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్య క్షులు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్, జిల్లా అధ్య క్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత 25 సంవ త్సరాలుగా పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నానని,రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా...

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 15 (మనం న్యూస్): కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర నాయకురాలు, అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.సుజాత రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, వారి బంధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత రెడ్డి మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయంగా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అరుణ, సుమన్, సాయి, వేంకటేష్‌తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి యువనేత అంజి జన్మదిన వేడుకలు



మానకొండూరు, జూన్ 15 (మనం న్యూస్): మానకొండూర్ మండలం లలితపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నేత బల్ల అంజి ముదిరాజ్ జన్మదిన వేడుకలు హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఈటల రాజేందర్ అంజి ముదిరాజ్ ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి సంపత్ రావు, నాయకులు పల్లె వెంకట్ రెడ్డి, చీకట్ల సంతోష్, ఉయ్యాల శశిధర్, శేఖర్, కుమార్, వినాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహాన్ని మానేరు రివర్‌ఫ్రంట్ బ్రిడ్జిపై నెలకొల్పాలి

### మంత్రి గంగులను కలిసిన గౌడ సంఘం నేతలు



కరీంనగర్ , జూన్ 15 (మనం న్యూస్): కరీంనగర్ నగర సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేస్తోన్న మానేరు రివర్ ఫ్రంట్ బ్రిడ్జి పైన తొలి తెలుగు ప్రజాస్వామిక విప్లవ వీరుడు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గౌడ సంఘం ప్రతినిధులు గురువారం మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రివర్ ఫ్రంట్ మానేర్ బ్రిడ్జి పైన గొల్కొండ కోటతో కూడిన సర్వాయి పాపన్న వీర విగ్రహ ఐలాండ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి ఆర్కిటెక్ ఇంజనీర్‌తో మాట్లాడి అంచనా వ్యయం సిద్ధం చేసుకుని తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి విగ్రహ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి గంగులకు గౌడ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరగోని పెంటయ్య గౌడ్ , కలర్ సత్తన్న గౌడ్, కోటగిరి భూమా గౌడ్, కట్ట సత్తయ్య గౌడ్, గొడిషేల రమేష్ గౌడ్ , అమరగాని నర్సయ్య గౌడ్, జక్కుల మల్లేశం గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, మల్లేశం గౌడ్, పరకాల మురళి గౌడ్, బుర్ర పరశురాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి దినోత్సవంలో పాల్గొన్న జడ్పీ సీఈఓ



తిమ్మాపూర్, జూన్15(మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని రేణికుంట గ్రామంలో గురువారం పల్లె ప్రగతి దినోత్సవకార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె ప్రగతి అభివృద్ధి, అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని కొమురయ్య, వైస్ ఎంపిపి వీరారెడ్డి, ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీవో, కార్యదర్శి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతిని విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, జూన్ 15 (మనం న్యూస్): శుక్రవారం నిర్వహించనున్న పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని జమ్మికుంట పట్టణంలో విజయవంతంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరుగనున్న పట్టణ ప్రగతి దినోత్సవ ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కమిషనర్ బి.శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూంలు తక్షణమే కేటాయించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి



జమ్మికుంట, జూన్ 15 (మనం న్యూస్): జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలను గుర్తించి పంపిణీ చేయాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇంటి స్థలం లేని పేదలను గుర్తించి 120 గజాల స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గూడు కోసం ప్రభుత్వ భూములను ఆక్రమించి గుడిసెలు వేసుకున్న ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబానికి 120 గజాల స్థలాన్ని రెగ్యులర్ చేయాలని,ప్రభుత్వ నిర్బంధ కాండను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుండి 27 వరకు జరిపే బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వేల ఎకరాల భూములు ప్రభుత్వ అధికారుల ప్రోపకంతో అన్యాక్రాంత మవుతున్న పట్టించుకోని పాలకులు, ఇంటి నీడ కోసం 60 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటే నిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. స్వాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న అతి గతి లేదన్నారు. ఆచరణ రూపం దాల్చని అనేక పథకాలు వాగ్దానాలు ఇస్తున్నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయకపోవడం మూలంగా రైతులు వడ్డీలు చెల్లించలేక, కొత్త రుణాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తామన్న ముఖ్యమంత్రి మాటలు నేటికీ నీటి మూటలే అయ్యాయని, నష్టపరిహారం కోసం రైతాంగం ఎదురుచూస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్య, ప్రగతిశీల వర్గాలను ప్రతిపక్షాలను, ప్రశ్నించే గొంతులను ఈ డి, సి బి ఐ, ఐటి సంస్థలను ఉపయోగించుకుంటూ దుర్వినియోగం చేస్తుందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ వాగ్దానం నీటి మూటే అయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొరేట్లకు,పెట్టుబడుదారులకు, ధనవంతులకు ఊడిగం చేస్తున్నారన్నారని వాసుదేవ రెడ్డి ఆరోపించారు. జమ్మికుంట ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందని, చేతులు తడపంది ఏ పని కావడం లేదని ప్రజానీకం బహిరంగంగా ఆరోపిస్తున్న పాలకులు ఎంత మాత్రం చర్యలు తీసుకోకపోవడం వల్ల వారి నిజాయితీని శంకించాల్సి వస్తుందన్నారు. గతంలో ఇసుక ట్రాక్టరుకు వెయ్యి రూపాయలు ఉన్న ఇసుకకు ఇప్పుడు ఐదు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహ వినియోదారులకు అందుబాటులో ఉండాల్సిన ఇసుకను పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తూ డబ్బులు గడిస్తున్నారన్నారు. కంచే చేను మేసిన చందంగా ఇసుక అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అక్రమ వ్యాపారులకు ఊతమివ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, చెలుపూరి రాములు పాల్గొన్నారు.

# చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



జమ్మికుంట, జూన్ 15 (మనం న్యూస్): ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్‌లో పడి మృతి చెందిన జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన చిన్నారులు నిత్యశ్రీ, సాత్విక్‌ల కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు చిన్నారుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల చేతుల్లోనే ప్రజారోగ్యం

### : మడిపల్లి సర్పంచ్ పరుశరాములు

### - పల్లె ప్రగతిలో పారిశుధ్య కార్మికులకు సన్మానం



జమ్మికుంట, జూన్ 15 (మనం న్యూస్): ప్రజల ఆరోగ్యం పారిశుధ్య కార్మికుల చేతుల్లోనే ఉంటుందని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మడిపల్లి గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదకర కోవిడ్ సమయంలో పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పరిసరాల పరిశుభ్రతకు అహర్నిశలు శ్రమించారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోసిన సత్యనారాయణ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషా పరిజ్ఞానం అందరికీ అవసరం

### ప్రొఫెసర్ సీతారామారావు



హుజురాబాద్ రూరల్, జూన్ 15 (మనం న్యూస్): మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యం లో ప్రతి ఒక్కరికీ ఆంగ్ల భాషాపరిజ్ఞానం అవసర మని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకుల పతి ప్రొఫెసర్ కె.సీతారామారావు అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం సహాయాచార్యులు డాక్టర్ పాలకుర్తి దినకర్ రచించిన 'లార్డ్ ఈ ఎల్ టీ క్లాస్ రూమ్ డైమెన్షన్స్ అండ్ డైనమిక్స్' పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అకడమిక్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆంగ్లం పై పట్టు సాధించడం ఎంతో అవసరమని, ఇలాంటి పుస్తకాలు భాషాభివృద్ధితో పాటు విషయ అవగాహనకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కళాశాల విద్య అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ డి.టి.చారి మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రతి విద్యార్థికి ఒక మార్గదర్శిగా ఉంటుందని పేర్కొంటూ ఇలాంటి పుస్తకాన్ని రూపొందించిన దినకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.వి.ఆర్.ఎన్. రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పి.వి.రమణ, డీన్ ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ షకీలా ఖానమ్, హెడ్ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ కెఆర్ఆర్.మాధురి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీనరసింహామూర్తి, కళాశాల ఉపన్యాసకులు ఎస్.మధు, ఉదయ శ్రీ, పరమేష్, చారి, రాజకుమార్, శ్రీనివాస్, రమేశ్, సమ్మయ్య, బోధనేతర సిబ్బంది పాషా, రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో ఘనంగా 'పల్లె ప్రగతి'



ఇల్లందకుంట, జూన్ 15 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. టేకుర్తి గ్రామంలో సర్పంచ్ మాదాసు వనమాల, లక్ష్మాజిపల్లి గ్రామంలో సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి, శ్రీరాములపల్లిలో సర్పంచ్ మొగిలి, కనగర్తి గ్రామంలో సర్పంచ్ మట్ట లలిత ఆధ్వర్యంలో పల్లె ప్రగతి కార్యక్రమాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నూతనంగా నిర్మించిన తెలంగాణ గ్రామీణ క్రీడా మైదానం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్డు, పల్లె ప్రకృతి వనాలు, పాఠశాల భవనాలను సందర్శించి గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేసి గీతలాపన చేశారు. తర్వాత గ్రామసభ నిర్వహించి గ్రామంలోని పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్మికులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా సాధించిన ప్రగతిని గ్రామ ప్రజలందరికీ పంచాయతీ కార్యదర్శులు క్లుప్తంగా వివరించారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు గుర్రం రజిత, నీల తిరుపతి, గ్రామ పంచాయితీల పాలకవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోడూరి రాణి, పిఏసిఎస్ డైరెక్టర్ నన్నేబోయిన రవియాదవ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.





# బండి సంజయ్‌ని కలిసిన బొమ్మ శ్రీరామ్

చిగురుమామిడి, జూన్ 15 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నూతనంగా నియమితులైన హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాల యంలో కలిసిన బొమ్మ శ్రీరామ్ సంజయ్‌కి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

### త్రీటౌన్ సిఐ శ్రీనివాస్



కరీంనగర్ క్రైమ్, జూన్ 15 (మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము 24 గంటల పాటు విధులు నిర్వహిస్తామని, అదే విధంగా శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరముందని కరీంనగర్ త్రీటౌన్ సిఐ వి.శ్రీనివాస్ అన్నారు. నూతనంగా విధుల్లో చేరిన సందర్భంగా 'మనం'తో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పోలీసుల ధ్యేయమని, ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటుగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు పాల్పడితే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏవైనా సమస్యలుంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. చట్టప్రకారంగా బాధితులకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఛిన్నాభిన్నంగా గీత కార్మికుల జీవితాలు

**- కులవృత్తిదారుల రుణాలకు గీత కార్మికులు పనికిరారా..?**

**- స్వరాష్ట్రంలో గీత కార్మికులకు రాజకీయ ప్రాధాన్యం తగ్గింది**

**: రౌండ్ టేబుల్ సమావేశంలో గీత వృత్తి, పారిశ్రామిక సంఘాల నేతలు**

కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 15 (మనం న్యూస్):గౌడ కులస్తుల ఆర్థిక అభివృద్ధి వృత్తి తోనే ముడిపడి ఉందని, అయితే క్రమేపి వృత్తి బలహీన పడుతుండడంతో గీత కార్మికుల బతుకులు ఛిన్నాభిన్నంగా మారాయని గీత వృత్తి, పారిశ్రామిక సంఘాల ముఖ్య నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ బీసీల్లోని ఇతర కులాల మాదిరిగా గీత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని ఆరోపించారు. గీత కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని, నిజాయితీని నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గురువారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పులి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖ్య నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన గీత సంఘాల నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. గీత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా రాష్ట్రవ్యాప్తంగా తాటి, ఈత వనాల పెంపకం, కల్లును బహుళ ప్రయోజన కారిగా తీర్చిదిద్దడం, మార్కెటింగ్ వ్యవస్థల కోసం ప్రత్యేకించి గీత పారిశ్రామిక అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థకు వెయ్యి కోట్ల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. రాష్ట్రంలోని కుల వృత్తుల వారికి ఇస్తున్న మాదిరిగానే గీత కార్మికుల ఉపాధి, సంక్షేమం కోసం ప్రత్యేకించి రెండు వేల కోట్ల నిధులు విడుదల చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. గౌడ కులానికి చెందిన విద్యార్థుల విదేశీ విద్య కోసం




ఆర్థిక సహాయం అందించాలని సమావేశం డిమాండ్ చేసింది. జనాభా ప్రాతిపదికన గౌడ కులస్తులకు స్థానిక సంస్థలు, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరింది. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకొని పక్షంలో వరంగల్ కేంద్రంగా వేలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. శాసన సభ ఎన్నికలకు మరో ఆరు నెలలకు మించి సమయం లేనందున ప్రశ్నించకపోతే, పోరాడకపోతే హక్కులు సాధించుకోవడం సాధ్యపడదని సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్ర జనాభాలో ఒక శాతం ఉన్న కులాలకు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి లక్షల రూపాయల బడ్జెట్ కేటాయిస్తున్న ప్రభుత్వం గీత కార్మికుల విషయంలో పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించింది. గ్రామీణ ప్రాంతాల్లో చెట్ల కేటాయింపు, పెంపకం వ్యవహారాలకు సంబంధించి ప్రతిఏటా రూపొందించే ఎక్సైజ్ పాలసీకి అతిగతీ లేకుండా పోయిందని సమావేశం మండిపడింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితాలోని కొన్ని కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించి, గీత కార్మికులకు అందులో స్థానం కల్పించకపోవడాన్ని తప్పు పట్టింది. రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న తామకు వ్యక్తిగత రుణాలు పొందేందుకు అర్హత లేదా అని ప్రశ్నించింది. తాము తెలంగాణ బిడ్డలమా? కాదా? మమ్మల్ని గుర్తిస్తున్నారా, లేదా? తేల్చి చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సమావేశం అభిప్రాయపడింది. గీత కార్మికుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి అనేది రాజకీయ ప్రాధాన్యతలపై ఆధారపడి ఉందని సమావేశంలో పాల్గొన్న వక్తలు అన్నారు. రాజకీయ ప్రయోజనాలు, తమ సొంత ప్రాధాన్యతల కారణంగా గీత కార్మిక సంఘం అనేక ముక్కలుగా విడిపోయిందని, వాటన్నింటినీ కలిపి ఐక్య సంఘంగా ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. గీత కార్మికుల్లో విభిన్న రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉన్నప్పటికీ, ఆయా పార్టీలకు అతీతంగా ఉద్యమించడం ముఖ్యమని, దానికి ముందు అందరిలో ఐక్యత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రం తో పోలిస్తే ప్రత్యేక తెలంగాణలో గౌడ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిపోయిందని వారన్నారు. రాజకీయ ప్రాతినిధ్యం లేని కారణంగానే ప్రభుత్వాలు గీత కార్మికులను అణగదొక్కుతున్నాయని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన నాయకులు పెద్ది వెంకటనారాయణ, వేముల ప్రభాకర్, బోనగాని యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రం గౌడ్, ఎస్ మల్లేశం గౌడ్, బొంగోని అశోక్ గౌడ్, నోముల ఉపేందర్ గౌడ్, అలేఖ్య, నాగుల వసంత, భూస వేణి రమేష్ గౌడ్, జి సత్యనారాయణ గౌడ్, తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, సింగం సత్తయ్య గౌడ్, సుమన్ గౌడ్ తో పాటు సుమారు వంద మంది పాల్గొన్నారు.

# ఘనంగా పల్లె ప్రగతి కార్యక్రమం



కొత్తపల్లి, జూన్ 15 (మనం న్యూస్): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఖాజీపూర్ , చింతకుంట గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ మహిళలు జరిపిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. నూతనంగా చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలను మార్చి దేశంలోనే ఏకైక సీఎం గా ఖ్యాతి గడించారని వెల్లడించారు. తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ వసతిని కల్పించి ఇండ్లలో ఉన్న చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల స్థానంలో కొత్త గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేసేందుకు మంత్రి గంగుల కమలాకర్ మంజూరు ఇప్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పిట్టల కరుణా రవీందర్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు సాబీర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి , పిఆర్‌డిఈ నవీన్ కుమార్, సర్పంచులు ఇల్లందుల రాజమ్మ మొగిలి, మంజుల సమ్మయ్య, ఎంపిటిసి సభ్యులు పట్టేం శారద లక్ష్మీనారాయణ, ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శులు శ్రావణ్, లక్ష్మయ్య, శేఖర్, తిరుపతి, శ్రీనివాస్, సతీష్, మహిళా సంఘం సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌లను వెంటనే నిలిపివేయాలి

## జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి

జమ్మికుంట, జూన్ 15 (మనం న్యూస్): డీసిల్టేషన్ పేరిట మానేరు నదిలోని కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల పరిధిలో అనేక చోట్ల రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టీఎస్ఎండిసి ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ల వ్యవహారం ప్రజాందోళన స్థాయి దాటి, ఉన్నత న్యాయస్థానాలకు చేరిన తరుణంలో వాటిని వెంటనే నిలుపుదల చేయాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జమ్మికుంటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో 18 చోట్ల ఏర్పాటుచేసిన ఇసుక రీచ్‌లకు వ్యతిరేకంగా మానేరు పరిరక్షణ సమితి నాయకులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో పిటిషన్ దాఖలు దాఖలు చేసి పొందిన నిలుపుదల ఉత్తర్వులను ఆనాడే జిల్లా యంత్రాంగం సంపూర్తిగా అమలు చేసి ఉంటే ఈ దుస్థితి దాపురించేది కాదన్నారు. కానీ టీఎస్ఎండిసి సహకారంతో ఇసుక మాఫియా కాంట్రాక్టర్లు ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ తమ పబ్బం గడుపు కోవడానికి కరీంనగర్ ,భూపాలపల్లిలో సైతం నూతన ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయడంతో మానేరు పరివాహక ప్రాంతంలోని స్థానిక రైతాంగం ఆందోళనకు గురవుతోందన్నారు. వారు ఆందోళన బాట చేపట్టడంతో అనివార్యంగా జరుగుతోన్న అక్రమాలకు వ్యతిరేకంగా తాము సైతం రైతాంగంతో కలిసి ఉద్యమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జులై మొదటి వారం వరకు ఇసుక రవాణా కొనసాగించవచ్చన్న రాష్ట్ర హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ, ఉద్యమకారులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా భారత సర్వోన్నత న్యాయస్థానం ఎన్జీటీ మధ్యంతర ఆదేశాలను సమర్థిస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించినట్లు సమ్మిరెడ్డి వివరించారు. ఈ పరిస్థితుల్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియా ఆగడాల కారణంగానే మానేరు నదిలో



విచ్చలవిడిగా ఇసుక తవ్విన కారణంగా పొత్కపల్లి కొండపాక పరిధిలో నిర్మిస్తున్న చెక్ డాం సమీపంలో అనేక ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయన్నారు. ఈ గుంతల కారణంగానే బుధవారం ఇద్దరు చిన్నారులు మృతి చెందారని, అదే ప్రదేశంలో గత నెలలో ఒక యువకుడు సైతం ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయారని తెలిపారు. ఈ మరణాలకు ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇసుక తవ్వకాలు చేపట్టిన కాంట్రాక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో హరిబాబు , ఆవుల తిరుపతి యాదవ్, అనిల్ ,రాంచందర్, తిరుమల్, సురేందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### సఫాయి కార్మికునికి సన్మానం

జగిత్యాల, జూన్ 15 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లె గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, ఐదు లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన గ్రామ సపాయి కార్మికుడు రౌట్ల లక్ష్మన్ ను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్‌తో కలిసి గ్రామంలోని సారగమ్మ దేవత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశ్, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మమత, ఉపసర్పంచ్ తిరుపతి, జెడ్పీ సీఈఓ



రామాంజనేయులు, ఎంపిడిఓ రాజేశ్వరి, తహసీల్దార్ నవీన్, ఎంపీవో రవి బాబు, డిఇ మిలింద్, ఎఇ రాజమల్లయ్య, సర్పంచులు బుర్ర ప్రవీణ్, సరోజన, మల్లారెడ్డి, సదాశివరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, శ్రీకాంత్, ప్రవీణ్, మల్లారెడ్డి, రాజు, యాదవ సంఘం అధ్యక్షులు గంగ మల్లయ్య, గంగ నీలయ్య, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.